www.jananinadam.com

Follow:

జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం



మంగళవారం 20-10-2026

సంపుటి : 2 సంచిక : 162

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad

ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 04

వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు దసరా పండుగ శుభాకాంక్షలు.

దసరా సందర్భంగా (20.10.2025) మా ఆఫీసుకు సెలవు. కాబట్టి శుక్రవారం (21.10.2025) వెలువడదు. పునర్దర్శనం గురువారం

జననినాదం

పత్రిక యాజమాన్యం



నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ కు

శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి 19: భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించనున్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్మెంట్ (ఐఎఐఓ) నూతన ప్రాంగణానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాంగణం కోసం ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాల భూమి కేటాయించింది. 2009లో జవహర్లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ (ఏజెఎనజఖీఓ) కింద ఎంపికైనప్పటికీ ఎన్ఐయూఎంకు రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించని కారణంగా ఇంతకాలం వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాలు కేటాయించింది. తెలంగాణలో పట్టణ విధానాల రూపకల్పనకు, కార్యాచరణ ఆధారిత పరిశోధన నంస్థగా ఎన్ఐయూఎం కీలకంగా పనిచేస్తుంది. 2028 జూన్ 2 నాటికి ప్రాంగణ నిర్మాణాన్ని పూర్తి చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున ప్రారంభించుకోవాలని ఈ నందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ (ఈఅఆం) ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (జఇూఒ) భవనాల నిర్మాణాలు, పరిసర ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

స్టాక్ మార్కెట్ పతనంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు..

2027లో ఆ ముప్పు పొంచి ఉందని హెచ్చరిక!

భారత మార్కెట్ బలహీనతకు సులభమైన నిధుల ఉపసంహరణ కూడా కారణమన్న నిర్మల

దేశ ఆర్థిక పునాదులు బలంగా ఉన్నాయని స్పష్టీకరణ

2027లో విదేశీ పెట్టుబడుల తరలింపు పెద్ద సవాలుగా మారే అవకాశం

ప్రపంచ పెట్టుబడులు ఏఐ రంగం వైపు మళ్లుతున్నాయని వెల్లడి

సెమీకండక్టర్ తయారీపై భారత్ దృష్టి పెట్టిందన్న ఆర్థిక మంత్రి



పెట్టుబడిదారులు తమ షేర్లను నులభంగా విక్రయించి డబ్బులు వెనక్కి తీసుకుం టుండటం కూడా స్టాక్ మార్కెట్ బలహీ నపడటానికి ఒక కారణమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నాడు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు బలం గానే ఉన్నాయని స్పష్టం చేశారు. అదే సమ

కాఫర్ డ్యాం నిర్మించి ప్రాణహిత నీటిని మళ్లించాలి

ఒక్కసారి కరువు వచ్చిందంటే చాలా ఇబ్బందులు పడాలి ... కవిత



2వ పేజీలో...

కాళేశ్వరం 19: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన కన్నేపల్లి (లక్ష్మీ) పంపు హౌస్ వద్ద ప్రాణహిత ప్రవాహాన్ని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.కాఫర్ డ్యాం నిర్మించి ప్రాణహిత నీటిని మళ్లించాలి.నవంబర్ నెలాఖరులోగా కాఫర్ డ్యాం నిర్మించుకుంటే కన్నేపల్లి పంపు హౌస్ వద్ద ఆందోళన చేస్తాం. మేడిగడ్డను బూచీగా చూపి రైతులకు నష్టం చేయవద్దు.ప్రశ్నించి, పోరాడటమే కాకుండా ప్రభుత్వానికి పరిష్కార మార్గాలను చెబుతున్నామని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు చాలా బాధలో ఉన్నారు. నిజానికి మన తెలంగాణలో ఉన్న రెండు పెద్ద నదులు గోదావరి, కృష్ణా నీళ్లను సరిగా వాడుకుంటే మనకు కరువు అనే పరిస్థితే ఉండదు.మనం తెలంగాణ కోసం పిడికిలి ఎత్తి ఉద్యమం చేసింది కూడా మా నీళ్లు మాకు కావాలనే.

సిద్దిపేట స్వచ్ఛత వెనుక పారిశుధ్య

కార్మికుల రెక్కల కష్టమే ఉంది..

కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల్సిందే

దసరా వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్



2వ పేజీలో...

సిద్దిపేట19: సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పారిశుధ్య కార్మికులతో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం దసరా పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీతో సంబంధం లేకుండా తన సొంత ఖర్చులతో కార్మికులను ఘనంగా సత్కరించి, మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు ప్యాంట్, షర్టులను పండుగ కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ....గతంలో కాంగ్రెస్ పాలనలో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు పారిశుధ్య కార్మికులకు మూడు నెలలు, ఐదు నెలలు, ఆరు నెలలైనా జీతాలు రాకపోతుండే. జీతాల కోసం ఎర్రజెండాలు పట్టుకుని ఆర్డీవో ఆఫీస్ ముందు, కమిషనర్

రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు

మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు



హైదరాబాద్ 19: తెలంగాణ రైతులకు చట్టబద్ధమైన భూ హక్కులు కల్పించి, భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం నచివాలయంలో అధికారులతో నిర్వహించిన నమీక్షలో భూభారతి చట్టం అమలు, పట్టాదారు పాస్‌బుక్కుల వంపిణీ, భూముల రీ-నర్వే, పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 5,68,858 పాస్‌బుక్కులు జారీ చేశామని, గతంలో ఇచ్చిన వాటితో కలిపి మొత్తం 12,40,366 పాస్‌బుక్కులు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రీ-నర్వేను వేగవంతం చేసి, అర్హులకు భూ హక్కులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించినకరవు: నిరంజన్ రెడ్డి

రైతుల కష్టాలకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న నిరంజన్ రెడ్డి

శ్రీశైలంలో 70 టీఎంసీల నీరున్నాపాలమూరు, కల్వకుర్తి వంపులు నడపడం లేదని ఆరోపణ

నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్



తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కార ణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు.

...మిగతా 2 లో...

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు?

గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

సూపర్ ఎల్ నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య

వర్షాలు తగ్గితే భూగర్భజాబు అడుగంటిపోయే ప్రమాదం

గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు

దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం

భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద ఆనకట్టను మంత్రి పరిశీలన



తెలంగాణలో ఎల్సినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...

శాతవాహన యూనివర్సిటీలో 49 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి

: మంత్రి పొన్నం ప్రభాకర్



2వ పేజీలో...

హుస్నాబాద్ 19: తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.తొలి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏడు విశ్వవిద్యాలయాల్లో మొత్తం 429 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయనుండగా, శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 49 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతినిచ్చిందని మంత్రి తెలిపారు. ఈ నియామకాలకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో నంబర్లు 141, 142లను విడుదల చేసిందని, కామన్ గైడ్‌లైన్స్ మరియు రోస్టర్ విధానానికి అనుగుణంగా ఈ నెలాఖరు నాటికి నోటిఫికేషన్లు వెలువడనున్నాయని పేర్కొన్నారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని వివిధ

సిద్దిపేట స్వచ్ఛత వెనుక పారిశుధ్య
కార్మికుల రెక్కల కష్టమే ఉంది..

మొదటిపేజీ తరువాయి...

ఆఫీస్ ముందు కార్మికులు నిత్యం ధర్నాలు చేసే దుస్థితి ఉండేది.నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 8,300 మాత్రమే ఔట్‌సోర్సింగ్ జీతం ఉండేది. అది కూడా కాంట్రాక్టర్ల చేతుల్లో పడి కార్మికులకు సకాలంలో అందేది కాదు.ఇవాళ సిద్దిపేటకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు, జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందంటే అది ఒక హరీశ్ రావు గొప్పతనం కాదు. ఉదయాన్నే లేచి, రాత్రంతా చలికి, వానకు ఇబ్బందులు పడినా పట్టించుకోకుండా చీపుర్లు పట్టి ఊడ్చే అక్కాచెల్లెళ్ల రెక్కల కష్టం వల్లే సిద్దిపేటకు అవార్డులు వచ్చాయి. ఊరందరికీ నిరంతరం సేవ చేస్తున్న కార్మికులకు ఒకరోజు స్వయంగా బట్టలు పెట్టి, కలిసి టిఫిన్ చేసి నా వంతుగా సేవ చేద్దామనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చాను.సిద్దిపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసిన తర్వాత పారిశుధ్య కార్మికుల పని భారం చాలా తగ్గింది. గతంలో మోరీల్లో దిగి చెత్తను ఎత్తి రోడ్డు పక్కన వేయాల్సి వచ్చేది, వారం రోజుల తర్వాత మళ్లీ దాన్ని ఎత్తే తీవ్రమైన శ్రమ ఉండేది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ఆ మోరీలు తీసే గోస, ఎత్తే తిప్పలు తప్పాయి.గతంలో ఎంత కష్టపడి రోడ్లు శుభ్రం చేసినా, పందులు వచ్చి అంతా ఆగమాగం చేసేవి, దుర్వాసన వచ్చేది. కార్మికులు చేసిన కష్టాన్ని పబ్లిక్ చూసేలోపే పందులు పాడుచేసేవి. వాళ్లందరినీ ఒప్పించి, ఉపాధి చూపించి, పందులను పూర్తిగా తొలగించడంతో సిద్దిపేట నిజమైన స్వచ్ఛ సిద్దిపేటగా మారింది, కార్మికులకూ శ్రమ తగ్గింది.ఊర్లో ప్రతి మూలన చెత్తకుండీలు ఉండి, వాటి చుట్టూ పందులు, కుక్కలు చేరి కార్మికులు చెత్త ఎత్తాలంటే ఎంతో నరకయాతన ఉండేది. ఆ చెత్తకుండీలన్నింటినీ తొలగించి, తడి చెత్త, పొడి చెత్త కోసం ఆటోలు ఏర్పాటు చేశాం. కార్మికులకు ప్లాస్టిక్ వంటి రీసైక్లింగ్ ద్వారా అదనంగా రూ. 300 నుంచి రూ. 500 వరకు ఆదాయం వచ్చే వెసులుబాటు కూడా



కల్పించాం.కార్మికుల శ్రమను తగ్గించేందుకు మూడు పెద్ద స్వీపింగ్ మిషన్లు కొనుగోలు చేసి మెయిన్ రోడ్లను వాటి ద్వారా శుభ్రం చేయిస్తూ కార్మికులకు ఉపశమనం కల్పించాం.నల్లా ఆపరేటర్ల గోస కూడా గతంలో తీవ్రంగా ఉండేది. ఎల్ఎండి పైప్‌లైన్ వేసినా గాలులు వచ్చినప్పుడు కరెంట్ పోవడం వల్ల సమయానికి నీళ్లు వచ్చేవి కావు. దాంతో 11 గంటలకో, రాత్రి 12 గంటలకో, తెల్లవారుజామున 5 గంటలకో నల్లాలు తిప్పాల్సి వచ్చేది. టైం లేకపోవడంతో ప్రజలు తిట్టేవారు, నల్లా ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడేవారు.

కాఫర్ డ్యాం నిర్మించి ప్రాణహిత నీటిని మళ్లించాలి

మొదటిపేజీ తరువాయి...

నీ తెలంగాణ వచ్చాక మన నీటిని సంపూర్ణంగా వాడుకున్నామా అంటే వాడుకోలేదు.తెలంగాణ ఏర్పడిన తర్వాత వానలు సరైన టైమ్ కి రావటంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా టైమ్ గడిచిపోయింది. బీఆర్ఎస్ టైమ్ లో కృష్ణా నది ప్రాజెక్ట్ ల పై కొంత పనులు చేసి 4 నుంచి 5 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చారు. ??ఉత్తర తెలంగాణలో ఎస్సారెస్పీ, కడెం, అప్పర్ మానేరు, మిడ్ మానేరు, లోయర్ మానేరు కు నీళ్లు ఇస్తూ 37 లక్షల ఎకరాలను స్థిరీకరణ చేసే ప్రయత్నం చేశారని అన్నారు.మొత్తంగా లక్షా 80 వేల కోట్లు ఖర్చు చేసి స్థిరీకరణ మాత్రమే చేశారు. కాళేశ్వరంలో కొత్తగా లక్ష ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారు. ఈ విషయం మనం చెబితే బీఆర్ఎస్ సోషల్ మీడియాలో మనపై దాడి చేస్తారు. కానీ నిజాలు మారవు. వాస్తవాలు కచ్చితంగా కఠినంగానే ఉంటాయి. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంకా ఘోరంగా పరిస్థితి తయారైంది. రూ. 26 వేల కోట్లు ఖర్చు చేసి కొత్త ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. అడిగితే బకాయిలు చెల్లించామని చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, దళిత బంధు లాంటి బకాయిలు చెల్లించకుండా ఇవే ఎందుకు చెల్లించినట్టు. ఇప్పుడు మనం ఉన్న ఈ ప్రాణహిత నది వద్ద ఎంత కరువు పరిస్థితులు ఉన్న సరే రోజుకు 2 టీఎంసీల నీళ్లు పోతుంటాయి. వీటిని సరిగా వాడుకుంటే మన రైతుల పొలాలకు నీళ్లు మంచిగా ఇవ్వొచ్చు. అందుకే ఈ ప్రభుత్వానికి ఒక ప్రపోజల్ ఇస్తూ సమస్య పరిష్కారానికి సూచనలు చేస్తున్నాం. మేము పార్టీ పెట్టిన కొత్తలో కూడా కృష్ణానది నీళ్లకు సంబంధించి నార్లపూర్ వద్ద రిజర్వాయర్ గురించి సొల్యూషన్ చెప్పాం. ఇప్పుడు కూడా కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద 93 మీటర్ల పైన కాఫర్ నిర్మిస్తే సమస్య పరిష్కరించవచ్చు. మేడిగడ్డకు సంబంధం లేకుండా ఇక్కడ నుంచి అన్నారం, సుందిళ్లకు నీళ్లను ఎత్తిపోయవచ్చు. ఈ నీళ్ల ద్వారా ప్రతి ప్రాజెక్ట్ ను రీఛార్జ్ చేసుకోవచ్చు. రూ. 25 కోట్లు ఖర్చు పెడితే నెలన్నర రోజుల్లో ఈ పనులు పూర్తి చేయవచ్చు. ఎల్ నినో పరిస్థితుల కారణంగా వచ్చే ఏడాది కూడా వానలు పడుతాయో లేదో అని చెబుతున్నారు. కానీ ఇప్పుడు మన కళ్ల ముందే రోజు 2 టీఎంసీల నీళ్లు పోతున్న వాడుకోవటం లేదు. ఈ విషయంలో రైతుల కోసం ప్రభుత్వానికి వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఒకవేళ ఈ ప్రభుత్వం వినకపోతే వారికి ఎలా చెప్పాలో కూడా మాకు తెలుసని



అన్నారు.తెలంగాణలో కోటి 36 లక్షల సాగు భూమి ఉంటే ఈ సారి కోటి 10 లక్షల ఎకరాలు సాగైంది. ఇప్పుడు పంట చివరి దశలో ఉంది. రైతులకు నీళ్లు, కరెంట్ అవసరం ఉంది, అందుకే మేము ఇప్పటికే ప్రభుత్వాన్ని అడుక్కొనైనా, కొనుక్కవచ్చైనా కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశాం. మేము డిమాండ్ చేసిన తర్వాతే ముఖ్యమంత్రి స్పందించి కేంద్రాన్ని కరెంట్ అడుగుతామని చెప్పారు. సమస్యపై పోరాటం చేయటమే కాకుండా సొలుష్యన్ కూడా చెప్పాం. కాళేశ్వరం కోసం దాదాపు 93 వేల కోట్లు ఖర్చు పెట్టి కొత్తగా లక్ష ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చారు. కాళేశ్వరం నీళ్లను ఇచ్చేందుకు కాలువలు తవ్వకపోవటంతో కొత్తగా 19 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వటం సాధ్యం కావటం లేదు. కాలువలను పూర్తి చేయాలంటే మరో 50 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి. ఈ ప్రభుత్వం ఇప్పుడు ఎలాగు అంత ఖర్చు చేసే పరిస్థితిలో లేదని అన్నారు.ఇప్పటికే ఎల్లంపల్లి సహా అన్ని రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటాయి. ఎల్లంపల్లిలో ఉన్న నీళ్లను తాగునీటి కోసం అని స్టోర్ చేశారు. రానున్న పదినెలలు మనం భయంకరమైన పరిస్థితులు చూడాల్సి ఉంటుంది. ఇప్పటికే 21 వేల చెరువులు ఎండిపోయి ముదిరాజ్, బెస్త సోదరులకు ఈ ఏడాది పనిలేని పరిస్థితి వచ్చింది. ఒక్కసారి కరువు వచ్చిందంటే చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకే ఆ పరిస్థితిని ఎదుర్కొనేందుకు మేము చేస్తున్న మంచి సూచనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.

ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించిన కరవు: నిరంజన్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి

మహబూబ్ నగర్ జిల్లాలోని పెద్దగూడెం తండాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించిన ఆయన, ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరవని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో నిరంజన్ రెడ్డి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఎల్ నినో పేరు చెప్పి ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టాలను వెంటనే అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, పాలమూరు, కల్వకుర్తి పంపులను ప్రభుత్వం నడపడం లేదని ఆరోపించారు. విద్యుత్ సరఫరాపై ప్రభుత్వానికి కనీస అవగాహన లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో సుమారు 2.5 కోట్ల మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. నష్టపరిహారం అందేవరకు రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

శాతవాహన యూనివర్సిటీలో
49 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి

మొదటిపేజీ తరువాయి...



కళాశాలల్లో ఖాళీల వివరాలు:యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హుస్నాబాద్:కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ 7,సిఎస్ సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 7, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ 7,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 5, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ 1, మెకానికల్ ఇంజినీరింగ్ 2, ఇంగ్లీష్ 1, మ్యాథమెటిక్స్: 2 ఫిజిక్స్ 2, కెమిస్ట్రీ 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్1, లైబ్రేరియన్ 1,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా యూనివర్సిటీ క్యాంపస్ లా న్యాయశాస్త్రం 8, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎల్ఎండీ క్యాంపస్, ఫార్మసీ 2, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ క్యాంపస్: కామర్స్ 1ఈ పోస్టుల భర్తీ ద్వారా ఉన్నత విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందుబాటులోకి వస్తుందని మంత్రి వివరించారు. అర్హత గల నిరుద్యోగ యువత ఈ నియామక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

స్టాక్ మార్కెట్ పతనంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు..
2027లో ఆ ముప్పు పొంచి ఉందని హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి...

యంలో విదేశీ పెట్టుబడులు భారీగా తరలి పోవడం 2027లో భారత్‌కు పెద్ద నవా లుగా మారవచ్చని హెచ్చరించారు.అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వార్షిక సమావేశాల సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మార్కెట్లో నగదు లభ్యత సులభంగా ఉండటంతో వెట్టుబడిదారులు తమ పెట్టుబడులను త్వరగా ఉపసంహరించుకుంటున్నారని ఆమె వివరించారు. ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగం వైపు మళుతున్నాయని సీతారామన్ పేర్కొన్నారు. ఏఐతో సంబంధం ఉన్న కంపెనీల్లో పెట్టుబడుల కారణంగా తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లపై వెట్టుబడిదారులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని వివరించారు. అమెరికా, ఏఐ రంగాల వైపు నిధులు తరలిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఏఐ పెట్టుబడుల ఊపు తగ్గి మార్కెట్లు పడిపోయినా భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్‌లో ఆ తరహా పెట్టుబడులు పెద్ద ఎత్తున రాకపోవడమే ఇందుకు కారణమని తెలిపారు. అధునాతన సాంకేతిక రంగంలో భారత్ వెనుకబడలేదని, సెమీకండక్టర్ తయారీపై కూడా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ ప్రధాన సూచీలు దాదాపు 12 శాతం పడిపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతోంది. అయినా విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుంచి భారీగా నిధులను వెనక్కి తీసుకుంటున్నారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్ఈఎల్) గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్ఫీఐలు) భారత ఈక్విటీల్లో 33 బిలియన్ డాలర్లకు పైగా విలువైన షేర్లను విక్రయించారు. అక్టోబర్ 16న మాత్రం వరుసగా 15 సెషన్ల పాటు విక్రయాలు జరిపిన తర్వాత ఎఫ్ఐలు మళ్లీ నికర కొనుగోలుదారులుగా మారారు. ఆ రోజు సుమారు రూ.1,166 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మరోవైపు, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు (డీఐఐలు) 45 సెషన్ల కొనుగోళ్ల పరంపరను ముగించి, సుమారు రూ.3,661 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ను ప్రారంభించిన సీఎం రేవంత్

రంగారెడ్డి 19: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ తరుణ్ జోషీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , మల్లు రవి , చామల కిరణ్ కుమార్ రెడ్డి , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి , పలువురు ప్రజాప్రతినిధులు, డీజీపీ సీవీ ఆనంద్ , ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ జోషీ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణం అద్దంల మెరిస్తుంది అంటే మీరే అలంకారం..

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట 19: సిద్దిపేట స్వచ్ఛత వెనుక పారిశుధ్య కార్మికుల రెక్కల కష్టమే ఉంది కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల్సిందే దసరా వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్. సిద్దిపేటకు దేశంలోనే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు వచ్చాయంటే అది తన గొప్పతనం కాదు చలిని, వానను లెక్కచేయకుండా చీపురు పట్టి శ్రమించిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల రెక్కల కష్టమే.నాడు కాంగ్రెస్ హయాంలో రూ. 8,300 ఉన్న జీతాన్ని బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రూ. 16,600 కు పెంచారు మధ్యవర్తులు, కాంట్రాక్టర్లను తొలగించి కార్మికులకే నేరుగా గ్రూపుల ద్వారా జీతాలు అందేలా చేశాం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా కార్మికులకు ఒక్క రూపాయి జీతం పెంచలేదు కానీ నిత్యావసరాల ధరలు, బస్సు ఛార్జీలు, కరెంట్ బిల్లులు మాత్రం విపరీతంగా పెంచేశారు.సిద్దిపేట లో భూగర్భ డ్రైనేజీ, స్వీపింగ్ మిషన్లు, చెత్తకుండీల తొలగింపు, ఇంటింటికీ ఆటోలు, పందుల నివారణ చేపట్టి పారిశుధ్య కార్మికులకు శ్రమభారం తగ్గించాం.కాళేశ్వరం, మల్లన్న సాగర్ ద్వారా నల్లా ఆపరేటర్ల కష్టాలు తీర్చాం పెరిగిన ధరల నేపథ్యంలో పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలని, మిగతా విభాగాల వారికీ గ్రూప్ విధానం అమలు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వంపై గట్టిగా పోరాడుతాం.సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పారిశుధ్య కార్మికులతో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి టిఫిన్ చేసి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం దసరా పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీతో సంబంధం లేకుండా తన సొంత ఖర్చులతో కార్మికులను ఘనంగా సత్కరించి, మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు ప్యాంట్, షర్టులను పండుగ కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.గతంలో కాంగ్రెస్ పాలనలో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు పారిశుధ్య కార్మికులకు మూడు నెలలు, ఐదు నెలలు, ఆరు నెలలైనా జీతాలు రాకపోతుండే. జీతాల కోసం ఎర్రజెండాలు పట్టుకుని ఆర్డీవో ఆఫీస్ ముందు, కమిషనర్ ఆఫీస్ ముందు కార్మికులు నిత్యం ధర్నాలు చేసే దుస్థితి ఉండేది.నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ. 8,300 మాత్రమే ఔట్‌సోర్సింగ్ జీతం ఉండేది. అది కూడా కాంట్రాక్టర్ల చేతుల్లో పడి కార్మికులకు సకాలంలో అందేది కాదు.సిద్దిపేటకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు, జాతీయ స్థాయి గుర్తింపు వచ్చిందంటే అది ఒక హరీశ్ రావు గొప్పతనం కాదు. ఉదయాన్నే లేచి, రాత్రంతా చలికి, వానకు ఇబ్బందులు పడినా పట్టించుకోకుండా చీపుర్లు పట్టి ఊడ్చే అక్కాచెల్లెళ్ల రెక్కల కష్టం వల్లే సిద్దిపేటకు అవార్డులు వచ్చాయి. ఊరందరికీ నిరంతరం సేవ చేస్తున్న కార్మికులకు ఒకరోజు స్వయంగా బట్టలు పెట్టి, కలిసి టిఫిన్ చేసి నా వంతుగా సేవ చేద్దామనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చాను.

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు? గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

సూపర్ ఎల్సినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి అనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇనుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇనుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తాం....

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 19: చెన్నూర్ పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో 15వ వార్డులో అభివృద్ధి పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించడం అభినందనీయమని, ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయగలమని తెలిపారు. డి.ఎం.ఎఫ్.టి. నిధుల ద్వారా 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా 70 షాపులను కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని, స్లాట్ల వారీగా కేటాయింపు ప్రక్రియను నిర్వహించి 3, 4 నెలలలో పూర్తి చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, లారీల రాకపోకల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బైపాస్ రహదారి నిర్మాణానికి 1 కోటి 60 లక్షల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించి, పట్టణాన్ని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రహదారులు, డ్రైనేజీలు, మార్కెట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోదావరి పుష్కరాల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, అభివృద్ధి పనుల కోసం 6 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్‌లోని శివాలయ అభివృద్ధికి 17 కోట్ల రూపాయలతో పనులు చేపట్టే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని, పుష్కరాలకు వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పట్టణంలోని అన్ని వార్డులలో సి.సి. డ్రైనేజీల నిర్మాణం చేపట్టి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాన్‌వెజ్ మార్కెట్, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముదిరాజ్, మైనారిటీ, గౌడ తదితర వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, సోమనపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటుకు 200 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందించే వధకం అమలవుతుందని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, చదువుపై ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ పథకం దోహదపడుతుందని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. పట్టణంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి క్యాజువాలిటీ విభాగం, అత్యవసర వైద్య సేవల నిర్వహణ, రోగులకు అందిస్తున్న చికిత్స అంశాలను పరిశీలించి, సిబ్బంది హాజరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. వైద్యులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వైద్య పరికరాల వివరాలను తెలుసుకుని, వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర వైద్య సేవలకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతతో పని చేయాలని, రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తూ, ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ. ప్లాంట్‌ను పరిశీలించి, రోగులు, వారి సహాయకులకు శుద్ధి చేసిన త్రాగునీటిని అందించాలని, ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని మధన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ చైర్ పర్సన్ సతీష్, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, డి.సి.హెచ్.ఎస్. డా. కోటేశ్వర్ రావు, ఆసుపత్రి పర్యవేక్షకులు డా. నత్యనారాయణ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ లోసీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకలకు సీఎం రేవంత్ రెడ్డి



నాగర్ కర్నూల్,అక్టోబర్ 19: పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం భద్రతాధికారులు, కలెక్టర్, ఎస్పీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి కట్ట మైసమ్మ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీఎం ప్రత్యేక పూజలు సాయంత్రం జమ్మి చెట్టు వద్దకు పాదయాత్రగా వెళ్లి పూజలు పారిశుద్ధ్యం, తాగునీరు, రవాణా సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచన గ్రామ పంచాయతీ కార్యాలయంలో పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశంసమావేశంలో ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వెలిచాలలో ఘనంగా చండీయాగం



రామడుగు19: రామడుగు మండలం వెలిచాల గ్రామంలో గల శివాలయంలో దుర్గ దేవి నవరాత్రుల ఉత్సవాలలో బాగంగా సోమవారం వేద పండితులచే ఘనంగా చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ వీర్ల ప్రభాకర్ రావు-సరోజన గార్లు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వర రావు కవిత గార్లు దుర్గామాత భవాని స్వాములు మహిళలు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని జైనూర్ మండల కేంద్రానికి చెందిన ఆత్రం శంభు మండల కేంద్రంలో నూతన మీ సేవా కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన వేములవాడ రవీందర్ తాను ప్రభుత్వ ఆసుపత్రిలో దోబీగా పని చేస్తున్నానని, తనకు ఆరోగ్యం సహకరించనందున తన కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ టి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రాకేష్ కుమార్ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన జుమ్మిడి అరుణ తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం అనుకూడా గ్రామానికి చెందిన శంకర్ తమ గ్రామంలోని పాఠశాలలో వంటగది నిర్మాణం చేశానని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం పొలస గ్రామానికి చెందిన కుర్సింగ సురేఖ తనకు గ్రామంలో గల అంగన్వాడీ టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం ఇప్పలనవేగాం గ్రామానికి చెందిన గుర్నూలె ఉషారాణి తమ గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ముగిసిన బతుకమ్మ వేడుకలు

సద్దుల బతుకమ్మతో సందడిగా వేడుకలకు ముగింపు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19: జిల్లాలో బతుకమ్మ వేడుకలు ఘనంగా ముగిశాయి. సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, యువతులు, చిన్నారులు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.
సోమవారం ఉదయం మహిళలు తమ బతుకమ్మలను సమీపంలోని వాగులు, చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసి వేడుకలకు ముగింపు పలికారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ వాడుగురే రోజా సోనాజి, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలుజిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్19: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (సీబీటీ) పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××), అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్షల నిర్వహణపై టీ.జీ.పీ.ఎస్.సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,,మెదక్ జిల్లాలోని నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లోపరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టులకు సంబంధించి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొదటి సెషన్ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 200 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1 గంట నుంచి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏవో యూనస్, నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవంబరు 1 నుండి జనజాతి గౌరవ్ దివస్ వేడుకలు-అనంత్ ప్రకాష్ పాండే



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19: భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నవంబరు 1 నుండి 15వ తేదీ వరకు జనజాతి గౌరవ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి అనంత్ ప్రకాష్ పాండే అన్నారు. సోమవారం ఢిల్లీ నుండి వీడియో సమావేశం ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనజాతి గౌరవ్ దివస్ వేడుకలలో భాగంగా నవంబరు 15న ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు, నవంబరు 1 నుండి 15 వరకు 15 రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలోని పాఠశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడంతో పాటు ప్రభాత్ ఫేరీలు చేపట్టాలని తెలిపారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో వారు అందించిన సేవలు, చేసిన త్యాగాలను విద్యార్థులకు, యువతకు తెలియజేసేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గిరిజనుల హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి పథకాలు, చట్టాల ద్వారా గిరిజనులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి, స్వయం ఉపాధి, వ్యవస్థాపకతను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గిరిజన భాషల్లో సమాచారాన్ని అందించేందుకు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ఆదివాణి మొబైల్ యాప్ ను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. జిల్లాలోని గిరిజన లబ్ధిదారులను వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టరు (రెవెన్యూ) ఎం.డేవిడ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద 5.232 కిలోల గంజాయి పట్టివేత

ఇద్దరు అరెస్ట్.. రూ.2.70 లక్షల విలువైన గంజాయి, రెండు సెల్‌ఫోన్లు, స్కూటీ స్వాధీనం

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ నితికా పంత్



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19: జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద రెబ్బెన పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 5.232 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.70 లక్షలు ఉంటుందని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ వెల్లడించారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఒడిశా నుంచి గంజాయి కొనుగోలు

పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. ఈ నెల 14న మొదటి నిందితురాలు జుమూర్ గెయిన్ ఒడిశాకు వెళ్లి, అక్కడ పింటూ అనే వ్యక్తి వద్ద రూ.15 వేలతో 5.232 కిలోల గంజాయిని కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అనంతరం గంజాయితో కాగజ్‌నగర్‌కు తిరిగి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

ఆమె మంచిర్యాల వైపు ప్రయాణిస్తుండగా, భర్త సురంజన్ గెయిన్ స్కూటీపై ఆమె కోసం వేచి ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. గంజాయిని స్వీకరించి కాగజ్‌నగర్‌లోని తమ నివాసానికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితులు

విశ్వసనీయ సమాచారం మేరకు రెబ్బెన పోలీసులు కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద 5.232 కిలోల ఎండు గంజాయి లభించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో జుమూర్ గెయిన్ (33), ఆమె భర్త సురంజన్ గెయిన్ (46) ఉన్నారు. వీరు గతంలో ఈస్గాం ప్రాంతానికి చెందినవారని, ప్రస్తుతం కాగజ్‌నగర్‌లోని క్యూ నంబర్ 68లో నివాసం ఉంటున్నారని పోలీసులు వెల్లడించారు.

రెండు సెల్‌ఫోన్లు, స్కూటీ స్వాధీనం

ఈ కేసులో 5.232 కిలోల ఎండు గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు, టీజీ 20 ఏ 1148 నంబరు గల స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.70 లక్షలుగా అంచనా వేశారు. ఈ ఘటనపై రెబ్బెన పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 353/2026గా ఎన్‌డీపీఎస్ చట్టంలోని 8(సి), 20(బి)(ఱఱ)(ఎ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఇతర వ్యక్తుల పాత్రపై విచారణ

గంజాయి సరఫరా వ్యవహారంలో ఒడిశాకు చెందిన పింటూ, మంచిర్యాలకు చెందిన మున్నీ, జైపూర్‌కు చెందిన చంద్రశేఖర్, రాజు తదితరుల పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గంజాయిని ఎక్కడి నుంచి సేకరించారు? ఎవరికి సరఫరా చేయాలని భావించారు? ఈ అక్రమ రవాణా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు

గంజాయి అక్రమ రవాణాను గుర్తించి, నిందితులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్న ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, వాంకిడి ఇన్‌చార్జి సీఐ వేణుగోపాల్, రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణతో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నితికా పంత్ అభినందించారు.జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వారు పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

వీరుడి వర్ధంతి సభను జయప్రదం చెయ్యండి



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19: "జల్.. జంగల్.. జమీన్" నినాదంతో నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన ఆదివాసీ పోరాట యోధుడు వీర కొమురం భీం 86వ వర్ధంతి ఉత్సవాల గోడ పత్రాలు, కరపత్రాల విడుదల కార్యక్రమం ఆసిఫాబాదు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది.ఈ నెల 26వ తేదీన చారిత్రక పోరుగడ్డ జోడేఘాట్ లో నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆదివాసీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు అందజేశారు.గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు అంబాజీకి మొదటి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. అనంతరం స్థానిక రాయ్ సెంటర్ భవనంలో ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. అలాగే జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ తో కలిసి గోడ పత్రికలను ఆవిష్కరించి, జోడేఘాట్ ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కుల కోసం ప్రాణాలర్పించిన కొమురం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. జోడేఘాట్ పవిత్ర భూమిపై ఈ నెల 26న జరగనున్న 86వ వర్ధంతి కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో 86వ వర్ధంతి ఉత్సవ కమిటీ చైర్మన్ పెందోర్ రాజేశ్వర్, కన్వీనర్ మడవి రఘునాథ్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు కోవ ఇందిర, కొలాం సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సిడాం నాగోరావు, కొమురం సురూ ఉత్సవ కమిటీ చైర్మన్ మారుతి, నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మూట ఎల్లయ్య, భూత బావురావులతో పాటు కొలాం, నాయకపోడ్, తుడుందెబ్బ సంఘాల నాయకులు, ఆదివాసీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్గామాత, శక్తి ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం



కరీంనగర్ అక్టోబర్ 19: చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం నగునూర్ దుర్గామాత ఆలయం, చైతన్యపురిలోని మహాశక్తి ఆలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగునూర్‌లో అన్నపూర్ణ దేవి అవతారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న ఆయన, మహాశక్తి ఆలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి చండీ హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గ ప్రజలతో పాటు కరీంనగర్ జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వారి కోరికలు నెరవేరాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ అన్ని కార్యాల్లో విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

మంత్రికి ఘనంగా స్వాగతం



కమాన్ పూర్,అక్టోబర్ 19: మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి, శ్రీ లలితాంబిక, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు దుద్దిళ్ల మారుతి, వొజ్జల గణేష్, పల్లి మురళి ల ఆధ్వర్యంలో వేద పాఠశాల విద్యార్థులు వేద మంత్రాలతో మంత్రికి స్వాగతం పలికారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంత్రి శ్రీధర్ బాబు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి శ్రీధర్ బాబు తీసుకుంటున్న నిర్ణయాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల్లో శ్రీధర్ బాబును శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గాంధీచౌక్ తో ఇతర ప్రాంతాల్లోని బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయాల అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ, పల్లి మురళీధర్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరి రాజు, రామడుగు సాయి శ్రీనివాస్, కె వి ఎల్ ఎన్ హరిబాబు, కొల్లారపు శ్రీనివాస్, శ్రీరంభట్ల శ్రీనివాస్, మహావాది జలజ, మన కంటి మురళి, దుద్దిళ్ల గణపతి, మహావాది దయానంద్, పల్లి ప్రహ్లాద్, మహావాది మురళి ప్రజలు పాల్గొన్నారు.

విజయదశమి వేడుకల భద్రతా ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని19: గోదావరిఖని సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న విజయదశమి వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విజయదశమి వేడుకల్లో భాగంగా రావణ కటౌట్ దహనం,క్రాకర్ షో, సినీ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రూట్ క్లియరెన్స్, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డికి ఆదేశించారు.కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

బతుకమ్మ ఏర్పాట్లలో బీజేపీ పాలకవర్గం విఫలం: చల్ల హరిశంకర్

మహిళలకు బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి



కరీంనగర్ అక్టోబర్ 19: బతుకమ్మ వేడుకల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించి మహిళలను ఇబ్బందులకు గురిచేసిన బీజేపీ పాలకవర్గం నైతిక బాధ్యత వహించాలని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. నగరంలోని 66 డివిజన్లలో బతుకమ్మ వేడుకల ప్రాంతాల్లో సరైన విద్యుద్దీపాలు, మైకులు, సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. సోమవారం మంకమ్మతోటలోని తన డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ పాలనలో బతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేవారని గుర్తుచేశారు. ప్రస్తుత పాలకవర్గం కనీస ఏర్పాట్లు చేయడంలో విఫలమైందని విమర్శించారు. దసరా సందర్భంగా రావణ దహనం, రామలీలా కార్యక్రమాలు, జమ్మి పూజలు జరిగే 16 ప్రాంతాల్లోనైనా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. బతుకమ్మ వేడుకల్లో జరిగిన నిర్లక్ష్యంపై కేంద్ర మంత్రి బండి సంజయ్, మేయర్, డిప్యూటీ మేయర్ స్పందించి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, మీర్ సౌకత్ అలీ, గంగాధర చందు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జమ్మికుంట లోని శ్రీ విజయలక్ష్మి జ్యువెలరీ వర్క్ షాప్ లో భారీ అగ్నిప్రమాదం..




జమ్మికుంట,అక్టోబర్ 19:జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ విజయలక్ష్మి జ్యువెలరీ వర్క్ షాప్ లో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా వంటలు చెడరేగడంతో వర్క్ షాప్ లోని వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనతో స్థానిక వ్యాపారస్తులలో ఆందోళన నెలకొంది. సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే వర్క్ షాప్ లోని ఫర్నిచర్, బంగారు ఆభరణాలు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. మంటలు వ్యాపిస్తున్న సమయంలో వర్క్ షాప్ యాజమాని, సిబ్బంది, అప్రమత్తమై కొంత జ్యువెలరీ ఫర్నిచర్ వస్తువులను బయటికి తీసుకు వచ్చినట్టుగా వారు తెలిపారు. దీనితో మరింత నష్టం జరగకుండా యాజమాన్యం సిబ్బంది అప్రమత్తతో కొంతమేర నివారించగలిగారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు విచారణ చేపడుతున్నారు..

మంత్రిని సన్మానించిన డైరెక్టర్



కమాన్ పూర్,అక్టోబర్ 19:రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శ్రీ ఆది వరహస్వామి డైరెక్టర్ తీగల రాజయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. రాష్ట్ర మంత్రి కమాన్ పూర్ వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట తోట్ల తిరుపతి యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నారు.

దసరా సద్దులు... విజయాల పద్దులు...!



పాలపిట్ట రెక్కలపైన సంబురాల సుక్క పొడిసింది,
శరత్కాలపు వెన్నెలంత లోగిల్ల గడప కెక్కింది,
అమ్మోరు కదంతొక్కి అసురుల పీచమణిచిన వేళ,
చెడును గెలిచిన మంచి.. విజయాల పండుగాయె ఇయ్యాల!
నవ రాత్రుల పూజలన్నీ నయగారంగా ముగిసే వేళ,
జమ్మి ఆకు బంగారమై చేతులు మారేటి వేళ,
అలాయ్ బలాయ్ దోస్తీతో లొల్లి లేని సంతోషం,
దసరా పండుగ తెచ్చెను పల్లెల్లో సరికొత్త ఉత్సాహం!
పూల జాతర ముగిసి బతుకమ్మ సాగనంపిన తరుణాన,
అమ్మవారి దీవెనలు ఇండ్లల్లో నిండిన సమయాన,
ఆయుధాల పూజలతో అరివీర భయంకరంగా నిలిచే,
విజయదశమి పండుగంటేనే తెలంగాణ గుండెల్లోన
కొలిచే!రావణాసురుని బొమ్మను రచ్చబండ కాడ కాల్చేస్తుంటే,
అధర్మపు నీడలన్నీ అగ్నిలోన మాడిపోతుంటే,
ధర్మం మళ్లీ గెలిచి లోకమంతా శాంతి నింపగా,
అజ్ఞానపు చీకట్లన్నీ మాయమై వెలుగులు పండగా!
గారెలు, సకినాల ముచ్చట.. కొత్త బట్టల మురిపాలెన్నో,
సుట్టాలు, బంధువుల పలకరింపుల నవ్వులెన్నో,
ఈ దసరా పండుగ అందరి బతుకుల్లో వెలుగులు నింపాలి,
తెలంగాణ లోగిళ్లల్లా ఎల్లకాలం సంతోషాలు పారాలి!

-జాటావత్ రాజు (యువ కవి, రచయిత) తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్ 9347196264.

ted at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar
ned from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad,
NI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com.Phone no:9550100197,9490111460